## శ్రీవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు
# పట్టువస్త్రాలు సమర్పణ



వివరాలు 8లో

నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 5 అక్టోబర్ 2024 | పేజీలు 10

## గందరగోళానికి దారితీస్తున్న
# భౌగోళిక, రాజకీయ పరిస్థితులు

- ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు
- భారత్‌పై ప్రభావం చూపనున్న తాజా పరిణామాలు
- దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనున్న మధ్య ప్రాచ్యం
- ప్రమాదంలో ప్రవాస భారతీయుల జీవన మార్గాలు
- ఇంధన భద్రతను పెంపొందించుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** భౌగోళిక రాజకీయ పరిస్థితులు గందర గోళానికి దారితీయనున్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులే దీనికి నిదర్శనం అన్నారు. ఈ పరిణామాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆయన తెలియజేశారు.

**మధ్యప్రాచ్యం...** భౌగోళిక, రాజకీయ పరిస్థితులు గందరగోళానికి దారి తీస్తున్న దరిమిలా..., ప్రత్యేకించి ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పూర్తి స్థాయి యుద్ధానికి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. సుదూర సంఘర్షణలు భారతదేశంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మధ్య ప్రాచ్యం, భౌగోళిక రాజకీయాలలో ఏర్పడిన గందరగోళానికి సంబంధించి, పతనానికి గురైయ్యే అనేక దేశాలలో భారతదేశం కూడా ఉందన్నారు. దేశాన్ని ప్రమాదంలో పడేసే ముఖ్యమైన కారకాల్లో ఇందనం ఒకటిని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ. 80 శాతం చమురును గల్ఫ్ దేశాల నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోందని గుర్తు చేశారు. మధ్యప్రాచ్య చమురుపై అధికంగా తాము ఆధారపడటం వల్ల, అక్కడ ఏదైనా సంఘర్షణలు జరిగితే వాటి ప్రభావం సరఫరాకు ప్రత్యక్ష ముప్పుగా పరిణమిస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఇంధనపు ధరలు కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థపై అలల ప్రభావాన్ని సృష్టిస్తుందన్నారు. తయారీ, ప్లాస్టిక్, రవాణా వంటి

మిగతా 2లో

## పెద్దశేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప అభయం





వివరాలు 2లో

## ధ్వజారోహణంతో వైభవంగా శ్రీవారి సాలకట్ల
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం



వివరాలు 4లో

# జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలి

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ సంబంధించి జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జిఓలు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వన సంరక్షణా సమితి, ఎఫ్‌పిఓలు, ప్రొగ్రసివ్ ఫార్మర్స్, జిల్లా సమాఖ్య సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌లో భాగంగా రానున్న 5 సంవత్సరాలకు 2047 నాటికి జిల్లా అభివృద్ధికి చేపట్టలవలసిన కార్యాచరణ ప్రణాళికల డాక్యుమెంటరీ సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో వైద్య సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ, ఉద్యాన, పశు సంపద, పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి సూచనలు ప్రభుత్వానికి డాక్యుమెంటరీ రూపంలో సమర్పించాలని అన్నారు. ఇప్పటి వరకు రైతులు, ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లు, ప్రభుత్వ ఉద్యోగుల నుండి కొన్ని సూచనలు సేకరించడం జరిగిందనన్నారు. జిల్లా స్థాయి విజన్ ప్లాన్ తయారీకి అక్టోబర్ 15 న ఆఖరు తేది అని, సలహాలు, సూచనలు చేయాలని తెలిపారు. జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. పుంగనూరు, కుప్పం ప్రాంతాలలో హార్టికల్చర్‌పై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువ అని ఆ ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ రావలసి ఉన్నదని, దీనితో పాటు పశుసంపద అధికంగా ఉన్నందున డెయిరీ అభివృద్ధి చేయవలసి ఉందని సూచించారు. యూనివర్సిటీలు స్థాపన జరగాలని, కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యం అందించడానికి ముందడుగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన పలువురు సూచనలు చేస్తూ విద్య, వైద్య రంగాల పరంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి కేంద్రంగా అభివృద్ధి జరిగిందని, జిల్లాలో పునర్విభజన తరువాత చిత్తూరు



మిగతా 2లో

## బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో తాళ్లమ్మ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు గ్రామ దేవత తాళమ్మఅమ్మవారిని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో బాలత్రిపుర సుందరి దేవిగా భక్తుల సందర్శనం ఉంచారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు. వేద పండితులచే సహస్రచన. కుంకుమ పూజ. ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉభయకర్తలగా గుంటుపూడి వెంకటేశ్వర్లు. మన్నెమ్మ కుటుంబ సభ్యులు ఉభయకర్తల వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## వరద బాధితులకు టైలర్స్ విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం టైలర్స్ అసోసియేషన్



ముఖ్యమంత్రి సహాయ నిధికి 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు వారి నివాసంలో విరాళా నిధిని అందజేశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కుట్టు మిషన్ తో బట్టలు కుట్టి ఆ వచ్చిన సొమ్ము ను కష్టకాలంలో వరదబాధితులను ఆదుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, నరసింహులు నాయుడు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార్, కార్యదర్శి నూర్జహాన్, వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి, జాయింట్ సెక్రటరీ మణి, కోశాధికారి రామమూర్తి, కృష్ణయ్య, కేశవులు, కవిత, బాబ్జి, రవి పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని కిట్టన్న మిషన్ వీధిలో



ఫ్రైడేలో భాగంగా ఇంటింటికి దోమ లార్వాన గురించి అలాగే మంచినీటి నిలువులపై మూతులు పెట్టుకోవాలని వారానికి ఒకసారి గృహంలోని ప్రతి నీటి నిల్వలను పారవేసి మరలా కొత్త నీటిని నింపుకొని వాడాలని తప్పకుండా మూతలు పెట్టుకోవాలని ప్రజలకు అవగాహన చేయు కార్యక్రమంలో యూపీఎస్సీ డాక్టర్ నిరంజన్, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, ఏఎన్ఎం అమ్ముదా, ఆశ రమాదేవి పాల్గొని ప్రజలకు దోమ కాటు వలన వచ్చు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి ఒక్కరూ సాయంకాలం ఇంటి తలుపులు మూసివేయాలని అలాగే దోమ నిర్మూలన కొరకు వీలైతే వేపాకు పొగని తీసుకోవాలని దోమతెరలు తప్పక వాడాలని వృద్ధులను చిన్న పిల్లలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలని ప్రజలను చైతన్య పరిచారు.

## మాజీ సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామమైన పూడిరాయ



దొరువు మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి అనారోగ్యం గురై తన ఇంటి వద్ద ఉండటంతో శుక్రవారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. రాజగోపాల్ రెడ్డిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు, తాను, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని పాశం సునీల్ భరోసా ఇచ్చారు. అవసరమైతే మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెంట గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రమీల,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, దయాకర్ ,రమణయ్య, తదితరులున్నారు.

## హెూం నీడ్స్ ప్రో అప్లికేషన్ యాప్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గృహ అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా హెూం నీడ్స్ ప్రో అప్లికేషన్ యాప్ ను శుక్రవారం ఓ ప్రవేటు హెూటల్లో హెూం నీడ్స్ ప్రో నిర్వాహకులు ఆవిష్కరించారు. సంస్థ డైరెక్టర్ కిన్నెర బాలాజీ మాట్లాడుతూ గృహ సేవా అవసరాలను తమ యాస్ ఒక చిన్న క్లిక్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. గృహ సేవా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు చేయడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. గూగుల్ ప్లేలో మా యాప్ ను డౌన్లోడ్ చేసుకు నామమాత్రపు రుసుముతో మా సేవలను పొందవచ్చని తెలిపారు. సౌలభ్యం, నాణ్యత, సంతృప్తిని వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కార్పెంటర్, ప్లంబింగ్, హౌస్ కీపింగ్, బ్యూటీషన్ వంటి ఐదు గృహసేవా అవసరాలు అందుబాటులో ఉన్నాయని, రాబోవు కాలంలో మరిన్ని గృహ సేవ అవసరాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




# జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాను విద్య, వైద్య, పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, ఉద్యాన రంగానికి సంబంధించి మామిడి, టమోటా పంట ఎక్కువగా ఉన్నదని, టమోటా సాగులో నాణ్యమైన విత్తనాలను అందజేయాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంచాయతీల వారీగా గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందని, వ్యవసాయ కూలీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్న యంత్రాల పరికరాలను పంపిణీ చేయడం ద్వారా కూలీల సమస్యలను అధిగమించవచ్చునని రైతుల తరఫున సూచించారు. వ్యవసాయంతో పాటు జిల్లాలో పాడిపరిశ్రమ పై ఎక్కువ మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారని, పాడి పశువుల ద్వారా పాలను మాత్రమే విక్రయించి ఆదాయం పొందుతున్నారని,గో మూత్రం, పేడను ఆదాయ వనరుగా మార్చుకునే అంశంపై పాడి రైతులకు అవగాహన కల్పించాలని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. ఎఫ్‌పిఓల ద్వారా నాణ్యమైన కూరగాయాలను ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి వినియోగించుకునేలా విధాన పరమైన నిర్ణయం చేపట్టడం ద్వారా అటు రైతులకు మేలు జరగడంతో పాటు విద్యార్థులకు కూడా తాజా కూరగాయలను అందించడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు మార్గం ఏర్పడుతుందని సూచించారు. రైతులకు సమీకృత వ్యవసాయం పై మరియు గొర్రెలు, మేకల పెంపకం ద్వారా రైతులకు ఎక్కువ ప్రయోజనాలు కలవనే అంశాలపై అవగాహన పెంచాలని సూచించారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నదని, ఇందుకు అవసరమైన నైపుణ్యం కలిగిన సిబ్బందితో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మంజూరు చేయాలని, పరిశ్రమకు అవసరమైన ముడి సరుకును అందించాలని సూచించారు. చిత్తూరు పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు టౌన్ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి, మౌలిక వసతుల కల్పన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జే సి జి. విద్యాధరి, జెడ్‌పి సిఈఓ రవి కుమార్ నాయుడు, సిపిఓ సాంబశివా రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, డిఎం అండ్ హెచ్ ఓ డా. ప్రభావతీ దేవి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖఅధికారి రాజ్య లక్ష్మి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## పెద్దశేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప అభయం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఏడుతలల స్వర్ణశేషవాహనంపై(పెద్ద శేషవాహనం) వైకుంఠనాథుని అలంకారంలో తిరుమాడ వీధులలో భక్తులను అనుగ్రహిం చారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్య భక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనాలపై స్వామివారు కనువిందు చేయనున్నారు. శ్రీవారి పెద్దశేష వాహనంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు.







## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి విషయానికి సంబంధించి జరిగిన అవినీతిపై దర్యాప్తు చేయడానికి శుక్రవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ఐదుగురు సభ్యులతో కలిసిన కమిటీని ఏర్పాటు చేయడానికి ఆదేశించడాన్ని టిడిపి తరఫున తాము స్వాగతిస్తున్నామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం అన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో నాస్తికుల విధానంతో అపవిత్రమైన తిరుమల కొండను ప్రక్షాళన చేయడానికకే... సాక్షాత్తు కలియుగ వైకుంఠమైన శ్రీవారు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడం జరిగిందని అన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమలను ఆధ్యాత్మిక క్షేత్రంగా భావించ కుండా, కేవలం ఒక వ్యాపార కేంద్రంగా మార్చుకుని తమ ఇష్టా రీతిన వ్యవహరించారని మండి పడ్డారు. 2019-24 మధ్య టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి,టీటీడీ బోర్డు చైర్మన్ లుగా వైవి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి నాస్తికులు పాలన వెలగబట్టడం దౌర్భాగ్యం అన్నారు. వీరి పాలనలో తిరుమలలో జరగని అవినీతి,స్వామివారికి జరగని అపచారం ఏదీ లేదన్నారు. శ్రీవారు ఒక నల్ల రాయని, ఆ రాతిని చెప్పుతో కొట్టాలని చెప్పిన పెద్దమనిషి కరుణాకర్ రెడ్డి కాదా అని అన్నారు. చైర్మన్గా పనిచేసిన వైవి.సుబ్బారెడ్డి సతీమణి నిత్యం సంకలో బైబిల్ పెట్టుకుని ఉంటూ. స్వామి వారి సన్నిధిలో అనాథ రక్షక గోవిందా అనకుండా.. జగన్ రక్షక గోవిందా అని స్మరించడం నిజం కాదా అని ప్రశ్నించా రు. ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి హెూదాలో తిరుమల బ్రహ్మోత్స వాల సమయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి ఒక్కసారైనా జగన్మోహన్ రెడ్డి తన భార్యతో కలిసి వచ్చారా అని ప్రశ్నించారు.నేడు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సిబిఐ దర్యాప్తులో ఆ ముగ్గురు రెడ్లు తిరుమలలో శ్రీవారి దర్శన టికెట్లు అమ్మిన విషయంలో కావచ్చు,సివిల్ ఇంజనీరింగ్ పనుల్లో కావచ్చు, తిరుపతి టిడిఆర్ బాండ్ల విషయంలో కావచ్చు..వాస్తవాలన్నీ వెలుగులోకి చూస్తాయని, తప్పు చేసిన ఏ ఒక్కరూ చట్టం నుంచి తప్పుకోలేరని హెచ్చరించారు.



## ఎంపీడీఓగా అమర్నాథ్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఎంపీడీవోగా అమర్నాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండల సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించి అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఈవోపీఆర్డి పురుషోత్తం ఆధ్వర్యంలో డీడీఓలు, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

## గాయత్రీ దేవి అలంకరణలో రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణ గిరి క్షేత్రంలో వెలసివున్న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వర స్వామి ఆలయంలో రాజరాజేశ్వరి దేవి గాయత్రీ దేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేక పూజలు, అలంకరణ, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు కార్యనిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉచిత ఇసుక విధానం అమలుపై సిపిఎం ధర్నా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించరు. ఆర్డీవో కార్యాలయం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నదని గత ప్రభుత్వం తరహాలోనే ఇసుకను అధిక ధరలకు ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉచిత ఇసుక ఇచ్చిన హామీ ఎక్కడ అని వాళ్ళు ప్రశ్నించారు. అక్రమ ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న పట్టించుకునే నాధులు లేరని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎం పర్యటన దృష్ట్యా ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలకు రానున్న నేపథ్యంలో టీటీడీ ఈఓ జె.శ్యామల రావు అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వకుళమాత వంటశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్‌వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రామకుప్పంలో మినీ గోకులం షెడ్లు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో రైతులకు పశువులు గొర్రెలు, మేకల షెడ్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మిని గోకులమ్స్) నిర్మాణ అనుమతి పత్రాలు అందించిన కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గంలో పాడిపరిశ్రమల మీద ఎక్కువగా ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి రైతులకు ఉపయోగంగా ఉండుటకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తోడ్పాటును అందించుటకు ఉద్దేశించి గోకులం షెడ్డుల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా రామకుప్పం మండలంలో మొదటి విడతలో 126 షెడ్డుల ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి ఆంజనేయ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్నానపు గదులకు శంఖుస్థాపన

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం కలవకొండ గ్రామంలో కొండపై స్వయంభుగా వెలసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్దస్నానపు గదులకు శంఖుస్తాపన చేశారు. శుక్రవారం ఉదయం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంలో దేవస్థాన కమిటీ కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం 4 లక్షల రూపాయలతో స్నానపు గదుల ఏర్పాటుకు ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు,ప్రజేంద్ర రెడ్డి, బాబు, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనను పరిశీలించిన కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల, తిరుపతి పర్యటన నిమిత్తం రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్య పనులను, ఏర్పాట్లను శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్న నేపథ్యంలో తనపల్లి క్రాస్ నుండి శ్రీనివాససేతు ఫ్లైఓవర్ మీదుగా అలిపిరి వరకు పారిశుద్ధ్య పనులను ఇంజనీరింగ్ హెల్త్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా ఉండాలని, బారికేడ్లు పటిష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపైన ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని, ముఖ్యమంత్రి పర్యటన మార్గంలో ఫ్లెక్సీలు అడ్డం ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ.మహేష్, రాజు, ఏసిపి బాలాజీ, రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



## లోరా బ్యూటీ సెంటర్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎయిర్ బైపాస్ రోడ్డులోని న్యూ బాలాజీ కాలనీలో ప్లస్ బ్రాంచెస్‌లో భాగంగా అధునాతన సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటుచేసిన లోరా బ్యూటీషియన్ సెంటర్‌ను శుక్ర వారం మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. లోరా బ్యూటిషన్ సెంటర్ అధినేతలు లోకేష్ బాబు, రత్న వారి కుమారుడు భువనేశ్వర్, కుమార్తె భవితతో కలసి మీడియాతో మాట్లాడారు. మగువుల అందాలకు మెరుగులు దిద్దే అద్భుతమైన సౌకర్యాలతో తమ లోరా బ్యూటీషియన్ సెంటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇందులో చెన్నైకి చెందిన బ్యూటిషన్లు అనుభవజ్ఞులైన వారిచే అత్యాధునిక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే బోటిక్, కాస్మోటాలజీ, అకాడమీ, జూలర్స్, మెహందీ, వంటి వాటితో పాటు బ్రైడల్ కు అనువైన విధంగా మగువల అందాలను తీర్చిదిద్దనన్నట్లు తెలిపారు. అందరికీ అనువైన ధరలలో లభించే తమ లోరా బ్యూటిషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్లస్ బ్రాంచెస్ అధినేత సంతోషి శ్రీకర్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కార్పొరేటర్లు నరసింహచారి, రత్నకుమారి, తాళ్లూరు ప్రసాద్, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ సౌకర్యం కోసం పరిశీలన

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామం వద్ద తూర్పునాటి చెరువు పరిధిలో రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అధికారులు పరిశీలన చేశారు. ఎన్నో సంవత్సరాలు రైతులు వ్యవయ ప్రయాసలకు ఒనర్చి వ్యసాయం చేస్తున్నారు. నీరు అందుబాటులో ఉన్నా భూములకు పారుదల సౌకర్యం లేక ఆయిల్ ఇంజన్లతోనే సాగు నీరు వినియోగించుకుంటున్నారు. రైతుల సమ్యలపై ఎన్నో సంవత్సరాలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తాజాగ గ్రామ ఉపసర్పంచ్ దువ్వూకరు వినయ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో విద్యుత్ శాఖ అధికారులకు బల్లవోలు గ్రామంలో భూములను, నీటి వనరులను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలన సూచించినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం విద్యుత్ శాఖ ఇఇ కె.వి నరేంద్రరెడ్డి, ఎఇ శేషాద్రిలు గ్రామానిక వెళ్లి తూర్పునాటి చెరువు పరిధిలోని భూములను పరిశృలించి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అదీగాక బల్లవోలు గ్రామ హరిజనవాడ నందు 11 కెవి విద్యుత్తు లైను పేదవాళ్ల ఇల్లు మీద ఉన్న విషయాన్ని కూడా ఈ ఈ ఏ ఈలు వెళ్లి పరిశీలన చేసి త్వరలోనే 11 కేవీ విద్యుత్ లైన్ ను ఇళ్ళ మీద లేకుండా తీసివేసి, దానికి ప్రత్యామ్నాయంగా వేరొక చోటకు మార్చి కరెంటు సరఫరాను యధావిధిగా ఇవ్వడం జరుగుతుందని గ్రామస్తులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సుధాకర్, టిడిపి కార్యకర్తలు, బల్లవోలు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## చంద్రబాబు సర్కార్‌కు చెంపపెట్టు : ఎంపీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ ఆరోపణలపై ఏపీ ప్రభుత్వం వేసిన సిట్‌ను రద్దు చేసి, నూతన కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయడం చంద్రబాబు సర్కార్‌కు చెంపపెట్టు అని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గురుమూర్తి సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశారు. గురుమూర్తి ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే ఏపీ ప్రభుత్వం వేసిన సిట్‌తో సరైన విచారణ జరగదని వైసీపీతో పాటు హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని జంతువుల కొవ్వుతో తయారు చేశారని ఆరోపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణల్ని నిజం చేసేందుకు సిట్ దర్యాప్తు చేస్తుందని అందరూ విమర్శించారు. సిట్ అనేది నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయదనే అభిప్రాయాన్ని బలపరిచేలా సర్వోన్నత



న్యాయస్థానం కూడా అలాంటి కామెంట్సే చేసింది. నిష్పక్షపాత దర్యాప్తు కోసం సీబీఐ డైరెక్టర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలపై సర్వత్రా సంతోషం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా తిరుమలపై రాజకీయ ఆరోపణలు చేయొద్దు. తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేలా వ్యవహరించొద్దు. తిరుమల కేంద్రంగా కక్షపూరిత రాజకీయాలకు తెరదించాలని తిరుపతి ఎంపీ ఆకాంక్షించారు.

## పీజీ సెట్ ధ్రువపత్రాల పరిశీలన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 2024 సంవత్సరానికి వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సు చేరడానికి నిర్వహించారు. ఇందులో ఏపీ పిజీ సెట్–2024లో ర్యాంకులు పొంది ఎస్వీయూలో ఫేస్–2 పీజీ సెట్‌లో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 4 నుంచి 7 తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలనకు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయానికి రావాలని డిఓఏ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. ఏపీ ఐసెట్ –2024 ఎంబీఏ, ఎంసీఏ కోర్సులో క్వాలిఫై అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్ కొరకు 7తేదిన డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయానికి రావాలన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు సర్టిఫికెట్లను పరిశీలించి అదే ఫీజు చెల్లించుకుంటారని తెలిపారు. ఎస్వీయూ పీజీ సెట్‌లో సీట్లు పొందిన విద్యార్థులందరూ ఈనెల 4 నుంచి 7 తేదీ వరకు స్టేట్ బ్యాంకు మిద్దె పైన ఉన్న డైరెక్టరేట్ అఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్ట్ చేయాలని కోరారు.

# భక్తులకు భక్తి శ్రద్ధలతో సేవలు అందించండి

**టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సేవకులు ప్రతి భక్తునిలో శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శిస్తూ, అత్యంత భక్తి, అంకితభావంతో, క్రమశిక్షణతో ఉత్తమమైన సేవలను అందించాలని టీటీడీ ఈఓ శ్యామలరావు కోరారు. తిరుమల ఆస్థాన మండపంలో శుక్రవారం శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఈఓ మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు సేవలందించేందుకు దాదాపు 4 వేల మంది శ్రీవారి సేవకులను టీటీడీ ఆహ్వానించిందన్నారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలు, ప్రత్యేకంగా అన్నప్రసాదం, తాగునీరు, లడ్డూ ప్రసాదాల పంపిణీ, శ్రీవారి ఆలయం, కల్యాణకట్ట, బయటి ప్రదేశాల్లో క్యూలైన్ల నిర్వహణ, అనేక కార్యక్రమాలలో శ్రీవారి సేవకుల సేవలను కొనియాడారు. శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహం లేకుండా, 4 వేల మంది శ్రీవారి సేవకులు బ్రహ్మోత్సవంలో భక్తులకు సేవలు అందించడం కోసం ఇక్కడకు రావడం సాధ్యం కాదన్నారు. శ్రీవారు అందించిన ఈ దివ్య అవకాశాన్ని వినియోగించుకొని భక్తులకు నిబద్ధతతో సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రసంగిస్తూ, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీవారి సేవా వలంటీర్లు యాత్రికులకు సేవలు అందిస్తున్నారన్నారు. వారి విలువైన,నిస్వార్థ సేవలకు గుర్తింపుగా, టీటీడీ ఇటీవల సుపథం ప్రవేశం ద్వారా శ్రీవారి దర్శన సౌకర్యాన్ని వారికి పునరుద్ధరించిందని చెప్పారు. అదేవిధంగా సేవ కులను, సుదూరంగా ఉండే వారి డ్యూటీ పాయింట్లకు తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



**ఈలపాట మాంత్రికుడు అద్భుత ప్రదర్శన**

సభ ప్రారంభంలో ప్రముఖ విజిల్ ఆర్టిస్ట్, బాపట్లకు చెందిన డాక్టర్ కె. శివప్రసాద్ ప్రత్యేక సంగీత కార్యక్రమం నిర్వహించారు. గంటకు పైగా అన్నమాచార్య సంకీర్తనలు, భజనలను విజిల్ ద్వారా ఆలపిస్తూ తన అరుదైన ప్రతిభను ప్రదర్శించ ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేశారు. గత 45 ఏళ్లలో 30కి పైగా దేశాల్లో 16 వేలకు పైగా ప్రదర్శనలు అందించిన బహుముఖ కళాకారుడిని టిటిడి ఈఓ, అడిషనల్ ఈఓ అభినందించారు. చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి రవి, పిఆర్ఓ పి నీలిమ, శ్రీవారి సేవా సిబ్బంది, సీనియర్ సేవకులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన శ్రీవారి సేవకులు కూడా పాల్గొన్నారు.



# బ్రహ్మచారిణిగా జ్ఞాన ప్రసూనాంబ భక్తులకు దర్శనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవంలో రెండవరోజు శుక్రవారం జ్ఞాన ప్రసూనాంబదేవి బ్రహ్మచారిని దేవి రూపంలో దివ్య మంగళకర స్వరూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో బొమ్మలకొలువు సుందర శోభితంగా ఏర్పాటు చేశారు. విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నవరాత్రి ఉత్సవాలు శాస్త్ర యుక్తంగా ప్రారంభమయ్యాయి. గిరిపుత్రి సౌభాగ్య మంగళకర రూపిని జ్ఞాన ప్రసూనాంబికా దేవి రెండవరోజు బ్రహ్మచారినదేవి రూపంలో భక్తులను అనుగ్రహించారు. శ్రీకాళహస్తి ఆలయంలోని అలంకార మండపంలో అమ్మవారి ఉత్సవ మూర్తికి బ్రహ్మచారినిదేవి అలంకారం చేసి వైభవంగా తీసుకువచ్చి అమ్మవారి ఆలయం ఎదుట ఉయ్యాలలో అమ్మవారి దివ్య మంగళకర రూపాన్ని కొలువ తీర్చారు. అమ్మవారి సన్నిధిలో వివిధ రకాలు దేవత ప్రతిమలు, బొమ్మలను ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే విధంగా ఆధ్యాత్మిక చింతన శోభను కలిగించేలా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు, వేదపండితులు ఆధ్వర్యంలో బ్రహ్మచారిని దేవి ఉత్సవ మూర్తికి విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించి బాల జ్ఞానాంబిక సన్నిధిలో అమ్మవారికి విశేష దీపారాధన సమర్పించనున్నారు. తొమ్మిది రోజులు పాటు విశేష దివ్య అలంకారాలతో దుష్ట సంహారణ చేసి లోక సంరక్షణ చేసిన శక్తి స్వరూపిణిగా అమ్మవారి దర్శన భాగ్యాన్ని భక్తులను పొంది అనుగ్రహం పొందాలని ఆలయ వేద పండితులు సూచించారు.



# ప్రదర్శనశాలలు ప్రారంభం




**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమలలోని కల్యాణవేదిక వద్ద ఏర్పాటుచేసిన ఫలపుష్ప, అటవీ, శిల్ప, ఫొటో ప్రదర్శనశాలలను టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రవేశ ద్వారంలో ఉంచిన దుర్యోధన పరాభవం, అటవీశాఖ ఏర్పాటు చేసిన శేషాచల శ్రేణుల సెట్టింగ్, టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర సాంప్రదాయ శిల్పకళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన చెక్క, సిమెంట్, లోహ శిల్పాలను సందర్శించారు. నాడు-నేడు కాన్సెప్ట్‌తో టీటీడీ ప్రజాసంబంధాల విభాగంచే ఏర్పాటైన ఫోటో ఎగ్జిబిషన్లోని, తిరుమల, దేవాలయం మరియు ఇతర ముఖ్యమైన అంశాలకు సంబంధించిన అరుదైన నాటి ఫోటోల సేకరణ, ప్రస్తుతం తిరుమల అభివృద్ధి చెందిన తీరును తెలిపే చిత్రాలు ఉన్నాయి. వివిధ శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాళ్లను ఈవో, అదనపు ఈవో అభినందించారు. జేఈవో గౌతమి, సివిఎస్‌వో శ్రీధర్, ఉద్యానవన డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ శ్రీనివాసులు, ఎస్వీ ప్రిన్సిపాల్ వెంకట్రమణా రెడ్డి, సీపీఆర్‌వో డాక్టర్ టి.రవి తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజారోహణంతో వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం 5.45 నుండి 6గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారిని, పరివార దేవతలైన అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, తిరుమల చిన్న జీయర్ స్వామి, ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, ఆగమ సలహాదారులు, టీటీడీ ఈఓ శ్యామలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబుకు బొజ్జల సుధీర్ రెడ్డి ఘనస్వాగతం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు స్వామివారికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ప్రభుత్వం తరపున తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. వీరికి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున జై చంద్రబాబు అని హర్ష ధ్వానాలతో స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయ ఆవరణలో కార్యకర్తలు నాయకులను ప్రజలను పలకరిస్తూ అర్జీ దారుల నుండి అర్జీలు తీసుకున్నారు. వీరికి అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి బాచ్ పాయ్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ పెంచల్ కిషోర్, ఎమ్మెల్యేలు నగరి భాను ప్రకాష్, చిత్తూరు గురజాల జగన్మోహన్, జిడి నెల్లూరు థామస్, పలమనేరు ఎన్.అమర్నాథ్ రెడ్డి, తిరుపతి ఆరణి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు వరప్రసాద్, సుగుణమ్మ, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ నాయుడులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయల్దేరి వెళ్ళారు.



# పవన్‌ను విమర్శించే స్థాయి నీది కాదు

సనాతన ధర్మాన్ని చాటి చెప్పేందుకే వారాహి బహిరంగ సభ

సనాతన ధర్మం పట్ల అంకితభావం కలిగిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్

వారాహి సభను విజయవంతం చేసిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు

శ్రీవారి లడ్డు నెయ్యిలో కల్తీ కాలేదని ప్రమాణం చేసే ధైర్యం ఉందా.?

భూమనకు ఎమ్మెల్యే ఆరణి సూటి ప్రశ్న



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మాన్ని పాటించాలని కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు సంరక్షకుడుగా ధర్మాన్ని చాటి చెప్పేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి బహిరంగ సభ నిర్వహించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సనాతన ధర్మంపై అంకితభావంతో ఉన్న గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. వారాహి సభ పవన్ కళ్యాణ్ మీద భూమన చేసిన విమర్శలపై శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. వారాహి డిక్లరేషన్ సభ విజయవంతం చేసిన జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డులు జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని, వాటి పరిరక్షణకు ప్రతి సంవత్సరం నిధులు కేటాయించాలని పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం గొప్ప శుభపరిణామం అన్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవారిని నల్లరాయితో పోల్చిన భూమన కరుణాకర్ రెడ్డికి పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి అర్హత లేదన్నారు. అన్యమతాన్ని ఆచరించే కరుణాకర్ రెడ్డికి సనాతన ధర్మంపై నీతులు చెప్పే స్థాయి లేదని, భూమన సూడో మనిషి చెప్పారు. సనాతన ధర్మం పట్ల అంకిత భావంతో ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలలో వాడే నెయ్యి వైసిపి ప్రభుత్వ హయాంలో కల్తీకాలేదని ప్రమాణం చేసే ధైర్యం కరుణాకర్‌కి ఉందా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్, వారి పిల్లల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కరుణాకర్ రెడ్డి, ఆయన కొడుకు అభినయ్ రెడ్డిలకు ఇక రాజకీయ భవిష్యత్ లేదని జోష్యం చెప్పారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సుప్రీం కోర్ట్ ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జరిగిన ఎన్నికల్లో కరుణాకర్ రెడ్డి పోటీ చేసి ఉంటే డిపాజిట్ కూడా దక్కిది కాదన్నారు. అన్యమతస్థుడైన కరుణాకర్ రెడ్డికి సనాతన ధర్మంపై మాట్లాడే అర్హత లేదఅని, రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ అన్నారు. అంతటి గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత కరుణాకర్ రెడ్డికి లేదన్నారు. జగన్ ను అదఃపాతాలానికి తొక్కిన పవన్ కళ్యాణ్ చంకలో చంటి బిడ్డో వైసిపి వాళ్ళ కడుపుల్లో కత్తో తేల్చుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జనసేననాయకులు మల్లిఖార్జున్, కీర్తన, రాజా రెడ్డి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కెఎంకె లోకేష్, పూసా మాధవ రావు, హేమకుమార్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కల్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం సాయంత్రం వైఖానస ఆగమోక్తంగా జరిగిన ధ్వజారోహణంతో ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ధ్వజారోహణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం.

**పెద్దశేషునిపై పరమపథనాథుడు...** కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం రాత్రి 7.30 నుండి 9.30 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఏడుతలల పెద్ద శేషవాహనంపై పరమ పదనాథుని అలంకారంలో మలయప్ప స్వామి అనుగ్రహించారు. ఆదిశేషుడు తన



శిరస్సుపై సమస్త భూభారాన్ని మోస్తుంటారు. ఆదిశేషుడు శ్రీహరికి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణునిగా, ద్వాపర యుగంలో బలరామునిగా శ్రీమన్నారాయణుడికి అత్యంత సన్నిహితంగా ఉన్నవాడు. శేష వాహనం ముఖ్యంగా దాస్య భక్తికి నిదర్శనం. స్వామి వారికి పానుపుగా, దిండుగా, పాదుకలుగా, ఛత్రంగా, వాహనంగా శేషుడు సేవ చేస్తుంటాడు. శేషుడిని దర్శిస్తే పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయని భక్తులు నమ్మకం.

**కంకణ ధారుడైన చెవిరెడ్డి...** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కంకణ ధారణ చేసుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవలో పాల్గొన్న ఆయన ఆ తర్వాత గోవింద మాల ధారణ చేశారు. గోవింద మాలతో దీక్ష చేపట్టిన చెవిరెడ్డి ఈనెల 12వ తేదీ జరిగే బ్రహ్మోత్సవాలు ముగింపు తర్వాత దీక్షను విరమించడం ఆనవాయితీ.



# తీరనున్న చిత్తూరు నగర ప్రజల దాహార్తి

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పుర ప్రజల దాహార్తిని తీర్చడానికి అమృత్ పథకం అనుసంధానంగా ఏషియన్ మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు(ఏఐఐబీ) అడవిపల్లి రిజర్వాయర్ కు ఇచ్చిన నిధులతో పైపు లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చిత్తూరుకు నీరు అందించాలిసిందిగా అధికారులకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దిశా నిర్దేశం చేసారు. అధికారులు స్పందిస్తూ పైపు లైన్ పనులు ప్రారంభించాలంటే నేషనల్ హైవే అధికారుల అనుమతులు కావాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అందుకు తగ్గ అనుమతులు మంజూరుకు చర్యలు చేపడతాం అని తెలియజేసారు, అడవిపల్లి రిజర్వాయర్ ద్వారా 0.785టీఎంసీ నీటిని చిత్తూరు పుర ప్రాంతానికి త్వరగా కేటాయించాలని నీటి పారుదల మంత్రి వర్యులను కోరారు, దామల చెరువు వద్ద 37 ఎం.ఎల్.డి. వాటర్ ట్రీట్మెంట్ సైట్ సమస్యను పరిష్కరించాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో చిత్తూరు నగర పాలక కమీషనర్ పి.నరసింహ ప్రసాద్, తిరుపతి ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బా రాయుడు, చిత్తూరు ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారి పుష్పగిరి నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోండి

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఊహా శ్రీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మద్యం షాపులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు లక్షల రూపాయలు డిపాజిట్ కట్టి టెండర్లు వేసుకోవాలని గూడూరు డివిజన్ ఎక్సైజ్ అధికారిణి ఊహశ్రీ అన్నారు. శుక్రవారం వాకాడు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నూతన మద్యం పాలసీ విధానంలో దరఖాస్తు దారుడు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో అఫ్‌లైన్‌లో 2 లక్షల రూపాయల డీడీతో దరఖాస్తుదారుడు వస్తే ఎక్సైజ్ స్టేషన్‌లోనే ఆఫ్లైన్ ద్వారా మద్యం షాపులకి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.11 వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా ఓపెన్ చేస్తారన్నారు, 12 వ తేదీ నుండి డ్రాలో విజేతలుగా వచ్చిన వారికీ షాప్ ఓపెన్ చేసుకోవచ్చన్నారు. వాకాడు సర్కిల్ స్టేషన్ పరిధిలోని 15 షాపులు ఉన్నాయన్నారు. మద్యం షాపులు వేసుకునుటకు ప్రతి ఒక్కరు అర్హులేనన్నారు. సమావేశంలో వాకాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలువురు స్వాగతం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో బాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించుటకు రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అనంతపురం రేంజ్ డీఐజీ శ్రీమతి షేముషి బాజ్ పాయ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రికి కమిషనర్ స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నగరపాలక సంస్థ కమిషనర్ నారపరెడ్డి మౌర్య స్వాగతం పలికారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి కమిషనర్ ఘన స్వాగతం పలికారు.





**సీఎంకు సుగుణమ్మ ఘన స్వాగతం...** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు సాలకట్ల బ్రహ్మోత్స వాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు నియోజక వర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఘన స్వాగతం పలికారు.

## మేనేజ్మెంట్ సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ విభాగంలో మేనేజ్మెంట్ సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.సువర్ణలతా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఏడో తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు అడ్మిషన్లకు విద్యార్థులు హాజరు కావాలన్నారు. అడ్మిషన్లకు హాజరయ్యే అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పరిపాలన భవనంకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

## ఎంపీడీఓగా చంద్రమౌళి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ ఎంపీడీఓగా చంద్రమౌళి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇతను నగరి నుండి పదవి బాధ్యతలు పెట్టినారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని ప్రజా ప్రతినిధులు మండలస్థాయి అధికారులు సహకరించాలని తెలిపారు.

## భక్తులకు అన్నదానం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం అలిపిరి పాదాల మండపం వద్ద అభయ హస్త గోవింద సేవ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభయ హస్త గోవింద సేవ మండలి నిర్వాహకులు జగన్నాథం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాల నుంచి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే శ్రీవారి భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్నప్రసాదాలు ఆనవాయితీగా పంపిణీ చేస్తున్నమన్నారు. ఇందులో భాగంగా భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మిత్రబృందం పాల్గొన్నారు.

## నగర సంకీర్తనను విజయవంతం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పేరటాసి మాసం మూడవ శనివారం పురస్కరించుకొని శనివారం ఉదయం 4:45 గంటలకు గోవిందరాజు స్వామి ఆలయ మాడవీధులలో నిర్వహించే నగర సంకీర్తన ను విజయవంతం చేయాలని నగర సంకీర్తన మండలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. కావున భక్తులందరూ నగర సంకీర్తనకు హాజరై శ్రీవారి ఆశీస్సులు అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

## శివయ్య సేవలో జేఎన్టీయూ రామ్ మనోహర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి జేఎన్టీయూ కమిటీ డాక్టర్ రామ్ మనోహర్ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి. ఏ.ఈఓ సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్. ఏ.పీ.ఆర్ఓ రవి. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీ నరసింహ విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్ వారి ప్రారంభిక్ (మూడు రోజుల) శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ హరికృష్ణ మరియు జిల్లా అధ్యక్షులు త్యాగరాజన్ రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమ క్రియాత్మక ప్రక్రియలో పాల్గొంటున్న రోశయ్య ఖండకార్య వాహ, గోపాల్ పాత్రు, జిల్లా శారీరక ప్రముక్ నిర్వహించుచున్నారు. భౌతిక్ కార్యక్రమంలో కుమారస్వామి, మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కాలాంశం సమారోగ్ నకు శ్రీ రెడ్డప్ప పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమునకు మూడు మండలాల నుండి దాదాపుగా 70 మంది పిల్లలు, యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖరామిశెట్టి రాజశేఖర్, యువరాజు, రోహిత్ కుమార్, రాజు పాల్గొన్నారు.



## వైసీపీ నేత మృతికి రాజేష్ నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండలం ఎట్టేరి గ్రామానికి చెందిన వైసిపి నేత శివకుమార్ రెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్ శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైద్యుడు దేవునితో సమానం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీ వల్ల పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు ఎంతగానో మేలు వైద్యశాస్త్రం ఎంత ఎదుగుతుందంటే అంతస్థాయికి కుప్పం ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు ఒకప్పుడు ఆరోగ్యశ్రీ కోసం ఉద్యమం చేశాం దాని ప్రతిఫలం నా బిడ్డతో కల్లారా చూసాను స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి ఆయన యొక్క విజన్ ఏ విధంగా ఉంటుందనేందుకు ఒక మంచి ఉదాహరణ మెడికల్ కాలేజ్ గత వారం రోజుల క్రితం నా పెద్ద కుమార్తె గుండె లయలో మార్పులు ఉన్నాయని గుర్తించిన వైద్యులు ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అజయ్ రామ్ చెప్పడం జరిగింది. మరొకసారి నమ్మకం లేకుండా బెంగుళూరు జయదేవ ఆసుపత్రిలో స్టడీ డాక్టర్ సంప్రదించినపరీక్షించిన వైద్యులు కచ్చితంగా గుండె లయలో మార్పులు ఉన్నాయని గుర్తించి ఆపరేషన్ చేయాలన్నారు. నిన్నటిది మెడికల్ కాలేజీ ఆపరేషన్ థియేటర్లో బెంగళూరు జయదేవ ఆసుపత్రి వైద్యులు లక్ష్మో ఫిజాలవి వైద్యులు గుండె లయను సరిచేసి డాక్టర్ సుమన్ రావు మరియు వారి వైద్య బృందం మూడు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సుమారు 7 గంటల సేపు చాలా కంప్లికేటట్టైన గుండె లయ మార్పులను మిల్లీ సెకండ్ తో సహా సరిచేసి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అప్పుడు వారు పడ్డ కష్టం, 13 కేజీల రేడియేషన్ కోటు మీద వేసుకుని కదలకుండా ఏడు గంటల సేపు నిలబడి చెమటలు పడుతున్న నిజంగా డాక్టర్ దేవుడితో సమానం ఆ క్షణం నా కళ్ళల్లో భగవంతుని చూసిన ఆనందం స్పష్టంగా కనబడుతుందినిజంగా చెబుతున్నాను మారుమూల ప్రాంతమైన కుప్పంలో ఇలాంటి అత్యున్నతమైన నాణ్యమైన వైద్య సహాయాలు అందిస్తున్న సంస్థ



చైర్మన్ దొరస్వామి నాయుడు, ఆ సంస్థను కుప్పంలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సహాయంలి అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సృష్టికర్త ఉద్యమం చేసిన నా దేవుడు మందకృష్ణ మాదిగ మరియు లిసుమారు 7 గంటల సేపు నిలబడి ఆపరేషన్ విజయవంతం చేసిన జయదేవా డాక్టర్ భాస్కరరావు నిజంగానే ఆ క్షణం నా కళ్ళకు దేవుళ్ళుగా కనిపించారు అందుకే అంటారు వైద్యుడు దేవుడితో సమానమని తర్వాత ఆయనతో మాట్లాడిన తర్వాత వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందిందని స్టడీ గుండెలయలో మార్పు చాలామందికి సాధారణంగా వచ్చే జబ్బులను సకాలంలో గుర్తించి వైద్యం చేయించుకుంటే ప్రాణులతో మిగులుతారని కుప్పంలో ఉన్న దాతలు మరియు నాయకుల సహకారంతో అతి త్వరలోనే కుప్పంలో స్టడీ గుండెలయలో మార్పు ఉచిత వైద్య క్యాంపు ఏర్పాటు చేస్తామని గుండె లయ మీద అవగాహన పెంచుతామని హామీ ఇచ్చారు.

## ఎంతటి వారినైనా వదిలిపెట్టం : చల్లా రామచంద్రారెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** చిన్నారి మరణానికి కారణమైన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని చల్ల రామచంద్ర రెడ్డి తెలిపారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నారి మరణం చాలా బాధాకరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెూమ్ మినిస్టర్ అనిత ఆదేశాల మేరకుమొట్టమొదటిసారిగా పుంగనూరులో సాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా కిడ్నాపర్లను త్వరగా పట్టుకునేటట్లు ఏర్పాట్లు చేస్తున్నా రన్నారు పుంగనూరు పట్టణంలో అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులకు మరణ శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన పాల్గొ న్నారు. తర్వాత ఉబేదుల్లా కాంపౌండ్‌లోని అస్వియా ఇంటి వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో సి.వి.రెడ్డి, పోలీస్ గిరి, సుహేల్, మండల అధ్యక్షుడు మాధవరెడ్డి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శి మోపూరు మోహన్ గంగరాజు, రామయ్య, అబ్బాస్, మంగళం సోము, సంజీవ భీంగనపల్లి రమణ వడ్డెరసంఘం నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవారి బ్రహ్మోత్సవ వైభవాన్ని వ్యాప్తి చేయండి

### రాంభగీచా-2లో మీడియా సెంటర్‌ని ప్రారంభించిన టీటీడీ ఈఓ శ్యామలరావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని రాంభగీచా–2 విశ్రాంతి భవనం మొదటి అంతస్తులో శుక్రవారం మధ్యాహ్నం టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, సివిఎస్వో శ్రీధర్ మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈఓ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరుని వైభవాన్ని, భక్తులకు టీటీడీ అందజేస్తున్న పలు యాత్రికుల సౌకర్యాలను బయటి ప్రపంచానికి విస్తృతంగా తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. మీ అమూల్యమైన సేవలను దృష్టిలో ఉంచుకుని వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు వై–ఫై కనెక్షన్, కంప్యూటర్లు, స్కానర్లు, టెలిఫోన్ సౌకర్యం, ఎల్‌ఈడీ టీవీ సహా అన్ని సౌకర్యాలతో మీడియా సెంటర్‌ను మా ముఖ్య ప్రజా సంబంధాల విభాగం ఏర్పాటు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యేంతవరకు రాంభగీచా– 2 రెండవ అంతస్తులో మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక అన్నప్రసాదం సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడింది. ఈ తొమ్మిది రోజుల్లో జరిగే వివిధ ధార్మిక కార్యక్రమాలు సంబంధించి మీడియాకు ఎప్పటికప్పుడు ప్రెస్ నోట్స్ మరియు ఫోటోలను మా పిఆర్ డిపార్ట్‌మెంట్ విడుదల చేస్తుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు శ్రీవారి వైభవాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఆర్‌వో డాక్టర్ టి.రవి, పిఆర్ఓ పి.నీలిమ, ఇతర కార్యాలయ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్కిట్ ఇంజనీరింగ్ కాలేజ్ పున: ప్రారంభించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఎన్నికల హామీ మేరకు తిరిగి ప్రారంభించాలని బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషనర్ వారి బృందం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి స్కిట్ ఇంజనీరింగ్ కాలేజ్‌ని ప్రారంభిస్తామని తెలిపారు.

## ఎక్సైజ్ ఎస్ఐగా శ్రావణ్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్ ఎస్సైగా శ్రావణ్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నాటుసారా తయారుచేసిన అమ్మిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 8 మద్యం దుకాణాలు మంజూరైందన్నారు. అనంతరం ఆయనను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## శాప్ చైర్మన్ రవి నాయుడుకు అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనిమిని రవినాయుడును టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో రవి నాయుడు ప్రమాణస్వీకారం మహోత్సవానికి హాజరై మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలవుతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అవిలాల వెంకటేశ్ యాదవ్, పార్లమెంట్ కమిటీ సభ్యులు విష్ణు, జానకిరామ్ పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా ప్రమీలరాణి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సాధారణ బదిలీలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ.ప్రమీలరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏఓ అన్నపూర్ణ రావు నూతనంగా ఎంపిడిఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏ.ప్రమీలరాణికి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసారు. ఎంపిడిఓ ప్రమీలరాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమేఅందేలా కృషి చేస్తూ,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సి.హెచ్ మధుమోహన్ దాస్, శ్రీనివాసులు, శ్రీహరి పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న కె.సురేష్ బాబు బదిలీలో నాయుడుపేటకు వెళ్లారు.

## కామాక్షి దేవి అవతారంలో బంగారమ్మ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయం, డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయం, స్కంద పుష్కర్ణి వద్ద వెలసిన రాజరాజేశ్వరి ఆలయం, డిఎంపురం పంచాయతీ పాత దేరాకండిగా గ్రామం వద్ద వెలిసిన నేనేరమ్మ ఆలయంలో, రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి. ఆలయాల వద్ద కామాక్షి దేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించినారు. ఉభయ దాతలుగా చాముండేశ్వరి శ్రీధర్ రెడ్డి కుప్పమ్మ కన్నా హెూటల్ ఈశ్వర్ ప్రసాద్ చరణ్ రాజ్, హర్ష ప్రియా, బాలరాజు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రసాద్, చంద్రశేఖర్ పిళ్ళై, మంజునాథ్ వర్మ, జగదీష్, ఆనంద్ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీఓను సన్మానించిన టీడీపీ నాయకులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన కె.సురేష్ బాబును శుక్రవారం పలువురు టిడిపి నేతలు సన్మానించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణారెడ్డి, గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి తదితరులు ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామాలలో పారిశుద్ధ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి :ఎంపీపీ

### కరెంటు సర్వీసు లేక నిరుపయోగంగా నూతన కార్యాలయాలు
### బడులు,గుడులలో మద్యం ప్రియుల ఆగడాలు,
### పట్టించుకోని పోలీసులు




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా బదిలీపై వచ్చిన వివిధ శాఖల అధికారులు సభకు పరిచయం చేసుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడదామన్నారు.వచ్చేది వర్షాకాలం అయినందున గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కోరారు. జడ్పిటిసి ఢిల్లీ రాణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు అయిన పక్కాభవనాలు డిసెంబర్ లోపల పూర్తి చేయాలని చెప్పారు.అన్ని గ్రామాలలో వీధిలైట్లు వెలగడానికి చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు. గ్రామాలలో పారిశుధ్యనికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నూతనంగా బదిలీ పైన వచ్చిన అధికారులు పారి వారి విధులను ఆదర్శవంతంగా నిర్వహించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు.సభలో మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రాయితీతో విత్తనాలను అందించామని సభకు తెలిపారు. మండల కేంద్రంలోని సింగల్ విండోలో ఎరువులు అమ్మకానికి లైసెన్స్ మంజూరు చేసినట్లు తెలియజేశారు. రాయితీతో రైతులు బిందు సేద్య పరికరాలకు దరఖాస్తుఉ చేసుకోవాల్సిన విధానాన్ని వివరించారు. మండల పశు వైద్యులు డాక్టర్ జయ కిషోర్ మాట్లాడుతూ వ్యాధుల నివారణకు పెద్ద సంఖ్యలో పశువులకు టీకాలు వేశామన్నారు. పదివేలకు పైగా మేకలు గొర్రెలు వంటి జీవాలకు వివిధ రకాల టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి 2 జయ వేలు మాట్లాడుతూ మండలంలోని కేకేవిపురం, కుప్పంబాదూరు, నెత్త కుప్పం ఉన్నత పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్‌లుగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కుప్పం బాదురు వైద్యాధికారిణి డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ మండల పరిధిలోని కుప్పం బాదూరు కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొత్తం 163 మంది గర్భిణీలను గుర్తించామన్నారు. వీరికి క్రమం తప్పకుండా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తూ తగిన సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. రాత్రివేళలలో ఆరోగ్యకేంద్రాల ఆవరణలో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించుతున్నట్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. డిప్యూటీ తాశీల్దార్ అన్వర్ బాష మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. తగిన ఆధారాలను జతపరిచి సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు సహకరించాలన్నారు. ట్రాన్స్కో ఏఇ గిరి మాట్లాడుతూ కరెంటు సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియపరచాలన్నారు. ఎంపీడీఓ ఇందిరమ్మ మాట్లాడుతూ మండలంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందరూ సమన్వయం చేసుకుంటూ పరుగులు పెట్టిద్దామన్నారు. ప్రజా సేవకులుగా మన బాధ్యతలను మన విధులను నిర్వహించటానికి శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఉపాధి హామీ ఏపీవో హంస వేణి, అటవీ శాఖ ఎఫ్బి ఓ తులసయ్య, అంగన్వాడీ పర్యవేక్షకులు, ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు, గ్రామీణ తాగునీటి శాఖ ఏఈ, ఆర్టీసీ సిబ్బంది పలు విషయాలను వివరించారు. మద్యం ప్రియులు బడులను గుడులను వదిలిపెట్టకుండా భయానక వాతావరణ సృష్టిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు సభ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

## మోక్షతకు రూ.10వేలు ఆర్థిక సాయం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మునిసిపాలిటీలోని నంది మంగళంలో కాలేయ క్యాన్సర్‌తో సతమతమవుతున్న మోక్షిత అనే 5 ఏళ్ళ చిన్నారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు గురువారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. చిన్నారి చెన్నైలోని గ్లోబల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ఆమె తల్లి ప్రియకు ఎంబి రోడ్డులోని తన కార్యాలయంలో నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు తానెప్పుడూ అండగా వుంటానని తెలిపారు. మోక్షితకు ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చేసి చిన్నారి ప్రాణాన్ని కాపాడాలని కోరుతున్నాను.కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవి నాయుడు, రాష్ట్ర ఎస్సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ధనపాల్, నాయకులు మధుసూదన్ రాజు, చంద్ర యాదవ్, అరవ ప్రకాష్,రాజేష్ పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న నారా చంద్రబాబు నాయుడుకు డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ భద్రత మధ్య సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక వాహనంలో తిరుమలకు బయలుదేరి వెళ్లారు.



## బాలత్రిపుర సుందరిగా బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్, చిత్తూరు జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అత్యంత వైభవముగా జరుగుచున్న దసరా మహోత్సవము 2024 సందర్భముగా మొదటి రోజు శుక్రవారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినారు. దసరా మహోత్సవములకు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ చల్లా రామ చంద్ర రెడ్డి (చల్లా బాబు) వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గువ్వల రమేష్ రెడ్డి, అతని బృదం విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి అమ్మవారిని దర్శించుకొన్నారు. సుబద్రమ్మ, కే.వెంకట రెడ్డి, కే.వి.ఆర్. సప్లైయర్స్, బోయకొండ, జానకి మల్లయ్య, మదనపల్లి, సుజాతమ్మ. జగదీశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి, కళావతి వెంకట్రమణ, గద్దూరు, లక్ష్మి దేవి వెంకట్రమణ, తిరుపతి, పూర్ణిమ ప్రదీప్ గోపాల్, బెంగళూరు వారు ఉభయ దారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హెూమము, చండీ హెూమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.





# శ్రీవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పణ







**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన శుక్రవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు ఆశీర్వదించారు. టీటీడీ ఈఓ ముఖ్యమంత్రి గారికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు. టిటిడి అధికారులలో సివిఎస్వో శ్రీదర్, డిప్యూటీ ఈఓలు లోకనాథం, భాస్కర్ పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికిన హాథీరాంబాబా మఠం నిర్వాహకులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల సమీపంలోని హాథీరాంబాబా మఠాన్ని సందర్శించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.హాథీరాంబాబాతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారు పాచికలాడిన విశేషాలు, మఠం యొక్క ప్రాశస్త్యం గురించి మంత్రికి క్లుప్తంగా వివరించిన అర్చక స్వాములు. అనంతరం వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద స్థానిక భక్తులతో మాట్లాడారు. జాపాలి ఆంజనేయ స్వామి గుడి దర్శించి ఆశీస్సులు స్వీకరించారు.



# గందరగోళానికి దారితీస్తున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

వాటిపై ఎక్కువగా ఆధారపడే రంగాలు.., పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను అనుభవించవలసి వస్తుందన్నారు. అవి అనివార్యంగా వినియోగదారులకు బదిలీ చేయబడతాయని, వస్తువులు, సేవల ధర పెరిగేకొద్దీ, ఇది సగటు భారతీయ కుటుంబాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని పెంచుతుందనీ.., పునర్వినియోగపరచలేని ఆదాయాలను తగ్గిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారాయన. మధ్యప్రాచ్యంతో దాని లోతైన ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాల దృష్ట్యా, భారతదేశం ఓ ప్రమాదకరమైన స్థితిలో ఉందన్నారు. ప్రత్యేకించి ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పూర్తి స్థాయి యుద్ధంగా పెరిగే ప్రమాదం ఉందనీ... ఇంధన భద్రతలో అంతరాయాల నుంచి మిలియన్ల మంది ప్రవాసుల జీవనోపాధి వరకు భారతదేశం గడ్డు పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చమురు ధరల పెరుగుదల భారతదేశ ఇంధన భద్రతపై తక్షణ ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయలేమన్నారు. చమురు ధరలు అధికంగా దేశం కరెంట్ ఖాతా లోటును మరింత తీవ్రతరం చేస్తాయన్నారు. ఎందుకంటే భారతదేశం ఎగుమతుల నుండి తక్కువ ఆదాయాన్ని పొందుతూ.., దిగుమతులపై గణనీయంగా ఎక్కువ ఖర్చు చేస్తుందని చెప్పారు. ఇది రూపాయి విలువ క్షీణతకు దారి తీస్తుందనీ.., ద్రవ్యోల్బణాన్ని పెంచుతుందన్నారు. ఆహారం, ఇంధనం వంటి నిత్యావసర వస్తువుల ధరలను మరింత పెంచేందుకు దారి తీస్తాయన్నారు. ఇప్పటికే ద్రవ్యోల్బణ ఒత్తిళ్లతో సతమతమవుతున్న దేశానికి, ముఖ్యంగా తక్కువ, మధ్య-ఆదాయ కుటుంబాల మనుగడను ప్రశ్నార్థకం చేస్తాయన్నారు. మధ్యప్రాచ్య సంఘర్షణల నడుమ భారతదేశం మరో క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందన్నారు. గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న 9 మిలియన్ల భారతీయ ప్రవాసుల భద్రత, జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రవాసులు ప్రతి ఏటా బిలియన్ల డాలర్ల చెల్లింపులను దేశానికి పంపుతూ ఉంటారని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, వారి కుటుంబాలకు కీలకమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తారనీ, జాతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా తోడ్పడతారని వివరించారు. యుద్ధం ప్రారంభమైతే, ఈ బహిష్కృతుల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారాయన, ఇది చాలా మంది స్వదేశానికి తిరిగి వచ్చేలా చేస్తుందనీ, రెమిటెన్స్ ఇన్‌ఫ్లోల నష్టం భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత అస్థిరపరుస్తుందని చెప్పారు. తక్కువ అవసరం ఉన్న సమయంలో ఆర్థిక ఒత్తిళ్లను మరింత తీవ్రతరం చేస్తుందన్నారు. ఈ తక్షణ ఆర్థిక ఆందోళనలకు మించి, ఈ ప్రాంతంలో భారతదేశ వ్యూహాత్మక పెట్టుబడులు కూడా ప్రమాదంలో పడవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్‌లోని చాబహార్ నౌకాశ్రయం చాలా ముఖ్యమైనదనీ, ఇది పాకిస్తాన్‌ను దాటవేసి మధ్య ఆసియాకు వాణిజ్య మార్గాన్ని సురక్షితమైన ప్రయత్నాలలో భాగంగా భారత దేశాన్ని అభివృద్ధి చేసిందనీ గుర్తు చేశారు. ఈ నౌకాశ్రయం అపారమైన వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉందనీ, వివాదాలలో ఏదైనా తీవ్రతరం దాలిస్తే తక్షణం తన కార్యకలాపాలను నిలిపివేస్తుందన్నారు. భారతదేశ వాణిజ్య ఆశయాలను బలహీనపరుస్తుందని ఆయన తెలియజేశారు. ఫలితంగా ఇది భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని బలహీనపరుస్తుందని తెలిపారు. చాబహార్ సంభావ్య షట్డౌన్ భారతదేశ విస్తృత ప్రాంతీయ వ్యూహానికి గణనీయమైన ఎదురుదెబ్బను సూచిస్తుందన్నారు.

భారతదేశ ఆర్థిక మార్కెట్లు కూడా మధ్య ప్రాచ్యంలో పెరిగిన అస్థిరత ప్రభావాలను అనుభవిస్తాయన్నారు. గ్లోబల్ స్టాక్ మార్కెట్లు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు అత్యంత సున్నితంగా ఉంటాయనీ.., ఈ ప్రాంతంలో పూర్తిస్థాయి యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల ద్వారా షాక్‌వేవ్‌లను పంపుతుందన్నారు. పెట్టుబడిదారులు సాధారణంగా అనిశ్చితి కాలంలో సురక్షితమైన ఆస్తులను కోరుకుంటారనీ.., ఇది భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుండి మూలధన ప్రవాహాలకు దారి తీస్తుందని ఆయన వెల్లడించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో కలిపి, ఇది ఆర్థిక వృద్ధిని అణిచి వేస్తుందనీ, పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతిన డంతో, భారతదేశంలో అనేక దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల పెట్టుబడుల్లో జాప్యం లేదా రద్దును ఎదుర్కోవచ్చని హెచ్చరించారు. ఇది దేశ ఆర్థిక కష్టాలను మరింత పెంచుతుందని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే చమురు ధరల పెరుగుదలతో తీవ్రంగా దెబ్బతిన్న విమానయాన రంగం కూడా గణనీయమైన సవాళ్లను ఎదుర్కోవలసివస్తుందన్నారు. విమానయాన సంస్థలు అధిక కార్యాచరణ ఖర్చులను కవర్ చేయడానికి టిక్కెట్ ధరలను పెంచుతాయనీ.., తద్వారా దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలు భారతీయ వినియోగదారులకు మరింత ఖరీదైనవిగా మారే అవకాశం ఉందన్నారు. అదనంగా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు విమానయాన సంస్థలు తమ ప్రయాణ మార్గాలను మార్చుకోవలసి వస్తుందని చెప్పారు. కార్యకలాపాలను మరింత క్లిష్టతరం చేస్తుందనీ, ఖర్చులను పెంచుతుందనీ ఆయన తెలియజేశారు. చమురు ధరల పెంపు కారణంగా పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం ఎలక్ట్రానిక్స్ నుండి ప్యాక్ చేసిన ఆహారాల వరకు వినియోగ వస్తువుల విస్తృత శ్రేణిపై క్యాస్కేడింగ్ ప్రభావాన్ని చూపుతుందన్నారాయన. ఈ ధరల పెంపు భారతీయ వినియోగదారులను తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ప్రత్యేకించి అనేక రంగాలలో వేతనవృద్ధి స్తబ్దుగా ఉందనీ, కుటుంబాలు తమ ఖర్చు అలవాట్లను సర్దుబాటు చేయడం, విచక్షణతో కూడిన కొనుగోళ్లను తగ్గించడం, అవసరమైన వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ కొత్త ఆర్థిక వాస్తవికతకు అనుగుణంగా ఉండాలనీ చిత్తూరు ఎంపీ సూచించారు. ఎదురవుతున్న ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి భారత ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చమురు దిగుమతి వనరులను వైవిధ్యపరచడం, దేశీయ ఇంధన ఉత్పత్తిని వేగవంతం చేయడం, ముఖ్యంగా పునరుత్పాదక ఇంధనాలలో, అస్థిర మధ్యప్రాచ్య ఇంధన మార్కెట్లపై భారతదేశం ఆధారపడటాన్ని తగ్గించడం కీలకమన్నారు. భారతదేశం తన ఇంధన భద్రతను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో భౌగోళిక రాజకీయ షాక్‌ల నుండి తనను తాను రక్షించుకునేందుకు వీలవుతుందని తెలియజేశారు. సంభావ్య సంఘర్షణ చెత్త ప్రభావాల నుండి దేశాన్ని రక్షించడానికి విధాన నిర్ణేతలు తప్పనిసరిగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇంధన వనరులను వైవిధ్యపరచడం ద్వారా, భారతదేశం ఈ తుఫానును నుంచి బయటపడేందుకు వీలవుతుందన్నారు. అదే సమయంలో భారత్ బలంగా కూడా ఉద్భవించగలదని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు..


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కిలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి తిరుమలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేసిన సందర్భంగా గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఏపీఎంను సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఏపిఎంగా కవిత బాధ్యతలు చేపట్టడంతో కార్వేటినగరం మండలం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు మురళి, బీసీ సెల్ నాయక్ రవి యాదవ్, రుక్కు బాబు, దేవా, పరంధామ్, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రిమినల్ చట్టాలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం న్యాయవిభాగం ఆధ్వర్యంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల సిబ్బంది కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ టి.మధుసూదన్ రెడ్డి, ఎస్సైలు జి సురేష్, కె అశ్విని, ఎస్ దివ్య కొత్త క్రిమినల్ చట్టాలు, అందులోని నిబంధనలను తెలియజేశారు. సైబర్ నేరాలు, రక్షణా చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, అందులో ఎటువంటి నేరాలు జరుగుతాయో వాటి నుంచి స్త్రీలు ఎలా జాగ్రత్త వహించాలన్న అంశాలను వివరించారు. కొత్త క్రిమినల్ చట్టాలలో ఉన్న మార్పులు, స్త్రీ సంరక్షణ చట్టాలలో మార్పుచేసిన కొత్త నిబంధనలను సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సీతాకుమారి, డాక్టర్ జి ఇందిరా, న్యాయ విద్యార్థినులు పాల్గొన్నారు.



## కాకాణిని కలిసిన కిలివేటి కామిరెడ్డి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరు పేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నెల్లూరులోని పార్టీ కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కారించి పూలబొకే అందించి అభినందనలు తెలియచేసారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు రాజకీయ విశేషాలను అయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఉన్నారు.



## బాల త్రిపుర సుందరి దేవిగా దుర్గాదేవి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సురావారిపల్లి సమీపంలో వెలసియున్న సురభి గో సంరక్షణశాలలో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గాదేవి బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్ స్వామీజీ అమ్మవారికి సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో అమ్మ వారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి భక్తులకు కనువిందుగా దర్శన భాగ్యాన్ని కల్పించారు. గో సంరక్షణ శాల చుట్టూ మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారిని గోశాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ అధికారులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కమిషనర్‌ను సన్మానించిన కార్మిక సంఘ నేతలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్.ఫజులుల్లా ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు కార్మికులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కమిషనర్ కు శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కారం కొరకు ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నెలవల హరికృష్ణ, మధు, వెంకట రత్నం, తేజ పాల్గొన్నారు.



# దొంగ పట్టాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి

### ఎఫ్. పి షాపుల పునర్విభజన పారదర్శకంగా జరగాలి
### తహసీల్దార్ల సమీక్షలో ఎమ్మెల్యే అమరనాథ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించాలని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లతో శుక్రవారం ఆయన రెవిన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళితే ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అన్నారు. అయితే వారి శ్రామికవేత్తలకు అనువైన భూములతో పాటు తగిన సౌకర్యాలను కల్పించకపోతే పెట్టుబడి దారులను ఆకర్షించలేమన్నారు. కాబట్టి నేటి సౌకర్యంతో పాటు రోడ్డు కనెక్టివిటీ ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలం కైగల్ పరిసరల్లోని ప్రభుత్వ భూములతో పాటు పెద్దపంజాణి మండలంలో గుర్తించాలన్నారు. ఇక అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల అందించేందుకు అనువైన స్థలాలను సైతం గుర్తించాలని, గత ప్రభుత్వంలో జరిగిన దొంగ పట్టాల అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోర్టులో నడుస్తున్న రెవెన్యూ కేసుల విషయంలో పురోగతి రావాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న చౌక దుకాణాల పునర్విభజన పారదర్శకంగా జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షలో తహసీల్దారులు ఇన్బనాదన్, మాధవ రాజు, శివ కుమార్, ప్రసన్న కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.



## పలువురి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే ఎన్.అమరనాథ రెడ్డి పలువురు నేతల మృతికి శుక్రవారం తన సంతాపాన్ని తెలియజేశారు. పలమనేరు మండలం రామాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కవీంద్రనాయుడు సోదరుడు నాగరాజు నాయుడు మృతికి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇక అదే గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రంగయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబీకులను కలిసి పరామర్శించారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి మండలం ఆకుల కొత్తూరు గ్రామానికి చెందిన యుగంధర్ గౌడ్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి శుక్రవారం మృతి చెందారు. దీంతో యుగంధర్ గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబీకులు ఆయన పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమాలలో బైరెడ్డిపల్లి మండలపార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, పలమనేరు మండల నాయకులు బాలాజీ నాయుడు, బాబు నాయుడు, గాలి రామచంద్ర నాయుడు,వెంకట మునిరెడ్డి, పూర్ణ చంద్ర, ప్రేమ కుమార్ ఆనంద నాయుడు, బత్తి గౌడ్, నాగభూషణం, తదితరులున్నారు.



## శ్రీకాళహస్తి ఇంజనీరింగ్ కాలేజీ పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం శ్రీకాళహస్తి నియోజకవర్గానికి తలమానికమైన స్కిట్ కళాశాలను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం ఉన్నత విద్య కమిషనర్‌తో జెఎన్టియు యూనివర్సిటీ యాజమాన్యంతో కలిసి జెఎన్టియుకు యూనివర్సిటీకి మిలీనియం అయ్యేవిధంగా అధికారులతో స్కిట్ కళాశాలలో పరిశీలించి చర్చించారు. స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను జేఎన్టీయూలో విలీనంపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి, రానున్న విద్యా సంవత్సరానికి స్కిట్ కళాశాలకు పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి, ప్రొఫెసర్ కృష్ణయ్య, ఇంచార్జ్ జేఎన్టీయూ రిజిస్టర్ రామ్మోహన్రావు, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారులు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలి

### సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని శుక్రవారం తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి చిన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిపోయిందని అయితే సామాన్యుడు చేతికి ఉచిత ఇసుక ఇంకా దొరకడం లేదన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఇసుక విక్రయయాన్ని రద్దుచేసి అందరికీ ఉచితంగా ఇస్తానన్న మాట ఎక్కడ అమలు కావడం లేదని 100 రోజుల్లో మంచి ప్రభుత్వం అని రాష్ట్రమంతా ఊదరగొట్టుకుంటున్న ఈ కూటమి కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల మంచి ప్రభుత్వంగా కాకుండా ముంచే ప్రభుత్వంగా ఏర్పడిందని అన్నారు. సామాన్యులకు అవసరమైన నాణ్యమైన ఇసుక లభించడం లేదని నాణ్యమైన ఇసుక కావాలంటే సుదూర ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. ఉచితం అన్న మాట పేరుకే తప్ప ఆచరణలో ట్రాక్టర్ ఇసుక ఇంటికి చేరే సరికి 6000 దాటుతోందన్నారు. ఇదే అదునుగా చూసి స్థానిక అవసరాల మాటున కొందరు కూటమి నేతలు ఏరులు వాగులు వంకలు ఆక్రమించుకుని ఏదేచ్ఛగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే నూతన ఇసుక విధానం పేరుకి గొప్పగానీ ఆచరణలో మాత్రం గతం కన్నా ఏమీ గొప్పగా లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్ 4 యూనిట్ల ఇసుక ధర పట్టణ ప్రాంతాల్లో 5000 నుంచి 6000 ఉండేది అని గ్రామీణ ప్రాంతాల్లో 3000 నుండి 4000 ఉండేదని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితమే అయినా రెవెన్యూ ,పోలీసులు కొందరి కూటమి నేతలకు రాయల్టీ పోను పట్టణ ప్రాంతాల్లో 7000 కు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 3000కు అందుతుంది. నాణ్యమైన ఇసుక కావాలంటే ఆదనంగా మరో వెయ్యి జమ చేయాల్సి వస్తుందన్నారు. ఇసుక కొరత అధిక రేట్ల వలన భవన నిర్మాణ రంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కొరవోడుతున్నది ఇళ్ల నిర్మానాలు చేసుకునే చిన్న మధ్యతరగతి వర్గాలు మీద భారం పడుతున్నదన్నారు. ఇసుక ఆన్లైన్ విధానం ప్రవేశ పెడుతున్నామని ప్రభుత్వం ప్రకటించిన దానికి ఆచరణకు పొంతన లేదు ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనబడుతున్నది ప్రజలంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఈ సమస్య జటిలం కాకముందే ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇసుకను ఉచితంగా ప్రజలందరికీ అంది ఇవ్వాలని నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి బుజ్జి, నగర కమిటీ సభ్యులు ఎం నరేంద్ర, ఎండి శ్రీనివాసులు, రాధాకృష్ణ, నాయకులు శ్రీరాములు, సుందరం, శేషయ్య, నారాయణ స్వామి, యూసఫ్, ప్రసాద్, బాదుల్లా, ముజాఫర్ పాల్గొన్నారు.

## బాల త్రిపురసుందరీగా దర్శనమిచ్చిన చౌడేశ్వరీ దేవి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామంలో దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు చాముండేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శ్రీ బాల త్రిపురసుందరి దేవి అలంకారంతో ప్రజలకు దర్శన మిచ్చారు పెద్ద సంఖ్యలో చుట్టుపక్కలగ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈరోజు కార్యక్రమంలో భాగంగాటెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా త్రినేత్ర డాన్స్ అకాడమీ తిరుపతి వారిచే భరతనాట్యము కూచిపూడి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు వేణుగోపాల్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి చాముండేశ్వరి దేవిట్రస్ట్ సభ్యులు, చదల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మేకల దొంగలు అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పరిసర ప్రాంతాల్లో మేకలను దొంగలించిన దొంగలను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వెదురుకుప్పం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. పెనుమూరు మండలం, పెనుమూరు గ్రామానికి చెందిన చెంచయ్య (42), తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన శరత్ బాబు (29) వెదురుకుప్పం మండలంలోని పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ దొంగతనంగా మేకలను దొంగతనంగా ఎత్తుకు వెళ్లడంతో దీనిపై నిఘా ఉంచి వారిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి ఏడు మేకలు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిల నుండి రికవరీ చేసిన మొత్తం సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కుపంపినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య వివరించారు.

## ముఖ్యమంత్రి సహాయానిధికి రూ.10వేలు విరాళం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరుకు చెందిన మహేశ్వర ధ్యాన యోగ అకాడమీ ఆధ్వర్యంలో రూ.10 వేల చెక్కును సీఎం ఆర్ఎఫ్‌కు విరాళంగా అందించారు. ఆ మేరకు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి చెక్కును అకాడమీ సభ్యులు రంగనాథ్, వెంకటరమణ, బాలాజీ, వెంకటరమణ గౌడ్, రవి, సుబ్రహ్మణ్యంలు అందజేశారు. విరాళం అందించిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



## కనుల విందుగా ఇరగలమ్మ తల్లి ఉత్సవాలు

**శ్రీరంగరాజపురం, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రులఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో వెలిసిన వివిధ అలయాల్లో శుక్రవారం,మూలూరు గ్రామంలో వెలిసిన శ్రీ ఇరగలమ్మ తల్లి ఆలయంలో శరన్న వరాత్రుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం అభిషేకం పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇరగలమ్మ తల్లిని శ్రీ వైష్ణవి దేవి అలంకారంలో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఉభయదారులుగా సి.రానెమ్మ రమేష్ రెడ్డి సి. చంద్రశేఖర్ రెడ్డి గాయత్రీ దంపతులు,ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ గుడి గ్రామంలో వెలిసిన ఆరిమాని గంగమ్మ ఆలయంలో వైభవంగా హోమం పూజలు జరిగింది. ఈ కార్యక్రమానికి ములూరు, యల్లంపల్లి, పిల్లారికుప్పం గ్రామస్తులు ఉభయదారులుగా తదితరులు వ్యవహరించారు. రాత్రి నాటకం ఉభయదారులుగా పత్తి గుణశేఖర్ నాయుడు, కార్య ర్వకుడు ధనంజయ నాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, చైర్మన్ లింగారెడ్డి, పాలకమండలి సభ్యులు మునికృష్ణయ్య,మనోరమ, ఉత్సవ సేవకమిటీ సభ్యులు సిద్దయ్య శెట్టి, జలేంద్ర నాయుడు పాల్గొన్నారు. మండలంలోని పిల్లారి కుప్పం క్రాస్‌లో వెలిసిన ఆదిపరాశక్తి ఆలయంలో విశేష అలంకరణ చేసి ఊరేగింపు ఘనంగా జరిగింది. పుల్లూరు గ్రామంలో వెలిసిన కుప్పమ్మ ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ఊరేగింపు చేసారు.



## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం తెలిపారు. శనివారం స్థానిక చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సహకారంతో కోర్ ఎన్జీవో ప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్ఐవి పై పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందు వలస ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబందాలు పెట్టు కోరాదని, ఒక్క సారి సిరంజిలను మరల వాడరాదన్నారు. రక్తమార్పిడి వలన ఈ విష యాల పై ప్రజలలో సైతం అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ స్థావన లో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోర్ సంస్థ ఓ ఆర్ లక్ష్మి పీఈ లు ప్రసాద్, బాలాజీ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్‌కె జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరం లోని రుక్మిణి కృష్ణ స్వామి జూనియర్ కళాశాల 18వ ఫ్రెషర్స్ డే కార్యక్రమం స్థానిక ఇరువారం నందు గల బాల త్రిపుర సుందరి కల్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ డీకే బద్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలానా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా నేర్పుతూ లక్ష సాధన కోసం కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్కే జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు డీకే అధికేశవ నాయుడు, సత్య ప్రభ ఎంతో ఉన్నత ఆశయాలతో పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం గౌడ్ సంఘం అధ్యక్షులుగా రమేష్ బాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీ నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులుగా అంతటి రమేష్ బాబు గౌడ్‌ని నియమించారు. శుక్రవారం తెలుగుదేశం నాయకులు శ్రీకాళహస్తి తహసిల్దారుకి నియామక పత్రం ఇవ్వడం జరిగినది. రమేష్ బాబు గౌడ్ మాట్లాడుతూ ఇకమీదట మా సంఘానికి సంబంధించిన గౌడ కులస్తులకు అందరికీ నేను జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాన్ని తహసిల్దార్ వారి కార్యాలయంకు తీసుకుపోయిన ఎడల తహసిల్దారు కుల ధ్రువీకరణ పత్రం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్. కంఠ రమేష్. గౌడ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ దొరబాబు గౌడ్, సెక్రటరీ మోహన్ గౌడ్, ట్రెజరర్ శ్రీధర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్. వైస్ ప్రెసిడెంట్ గౌడ్. చిట్టి మునిరత్నం గౌడ్, అరగొండ భాస్కర్ గౌడ్, నాగరాజు గౌడ్, తిరకాల ఓం ప్రకాష్‌గౌడ్, వివేక్‌గౌడ్, కులపెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈగా రంగనాథం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం విద్యుత్ ఏఈగా రంగనాథం శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఏఈ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఏఈ రంగనాథంను సబ్ ఇంజనీర్ ఎల్ మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బంది స్వాగతం పలికారు.

## సంస్కృతి వర్సిటీలో ఘనంగా సరస్వతి పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ నందు శుక్రవారం ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి హాజరు కాగా డిప్యూటీ లైబ్రరీ డాక్టర్ వసంత్, గ్రంథాలయ సిబ్బందితో కలిసి సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి విద్యార్థులు అందరికీ జ్ఞానాన్ని ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆ సరస్వతి దేవి అనుగ్రహం అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లత, న్యాయశాస్త్ర వరిష్టాచార్యులు ప్రొ.సంపత్‌కుమార్ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కనకదుర్గా దేవి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పాతపేట దుర్గా నగర్ కాలనీలో శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. రెండవ రోజు గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇలా ప్రతిరోజు కనక దుర్గమ్మ తల్లికి అలంకరణం చేయడం జరుగుతుందన్నారు.



## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** గత 40 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి విద్య' వైద్యం. లక్ష్యంగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందిన నాయకుడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని సూళ్లూరుపేట తెలుగు దేశం పార్టీ సూళ్లూరుపేట రూరల్ కార్యదర్శి పాకం వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. అంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మన్నె ముత్తూరు ' అబాక కోనెపల్లి మంజూరు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు నిత్యం పనులకు పోయో కూలీలు ఆటోలో దివ్యచక్ర వాహనాల్లో వెళ్లి పనులు చేసుకునే వారు అయితే మా గ్రామాలకు బస్సు సౌకర్యం కావాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయ శ్రీ 'తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జి నెలవల సుబ్రమణ్యం 'కొండేపటి గంగా ప్రసాద్ లకు తెలియ చేయటంతో వెంటనే స్పందించి ఆర్ టి సి వారితో మాట్లాడి త్వరలో మాగ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు అంతే కాకుండా త్వరలో మహిళలకు ఫ్రి బస్సు పథకాన్ని అమలు కావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

## చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా చంద్రబాబు కోటా ఘన స్వాగతం పలికారు.

